క్లుప్తంగా

నూతన కమిటీ ఎన్నిక

బీబీనగర్: మండలంలోని కొండమడుగు గ్రామంలో సోమవారం తెలంగాణ వికలాంగుల సాధన సమితి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా సాధన సమితి జిల్లా, గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా కనకబోయిన నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా మద్దూరి నవీన్, గ్రామ అధ్యక్షుడిగా రామప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా శ్రీకాంత్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు కిరణ్‌కుమార్, సర్పంచ్ లతారాజేష్, ఉప సర్పంచ్ కృష్ణవేణి గోపాల్ పాల్గొన్నారు.

రజక సంఘం కమిటీ..

ఆత్మకూరు(ఎం): మండలం కప్రాయపల్లిలో రజక సంఘం కో–ఆపరేటివ్ సొసైటీ కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా చింతల పక్కీర్, ఉపాధ్యక్షులుగా ముదిగొండ లక్ష్మయ్య, చెర్లపల్లి అయిలయ్య, ప్రధాన కార్యదర్శిగా కొడపర్తి శోభ, సహాయ కార్యదర్శిగా చింతల సరిత, కోశాధికారిగా చెన్నూరి నర్సింహ, ఎదునూరి భిక్షం, సలహాదారులుగా ఎలిమినేటి శ్రీను, డైరెక్టర్‌లుగా చెర్లపల్లి ఉదయ్, ముదిగొండ రాములు, ఎలిమినేటి పాండు ఎన్నికయ్యారు.

ఈఎంటీ, పైలట్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

భువనగిరి: ఈఎంఆర్ఐ, గ్రీన్ హెల్త్ సర్వీసెస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 108 వాహనాల్లో ఈఎంటీ, పైలలట్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ నసీరుద్దీన్ సోమవారం ఒక ప్రకటలో పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 8008935522 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

మోడల్ స్కూల్‌లో ప్రవేశాలకు..

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలోని లక్కారంలోని మోడల్ స్కూల్‌లో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపల్ దీప సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 6వ తరగతిలో 100సీట్లు, 7వ తరగతి నుంచి 10వ తరగతుల్లో మిగిలి ఉన్న సీట్లకు ఈ నెల 15వ తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రవేశపరీక్ష ఏప్రిల్ 16న ఉంటుందన్నారు. ఆసక్తి గల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

పుస్తకాల బహూకరణ

రామన్నపేట : మండలంలోని కక్కిరేణి ప్రజావాణి గ్రంథాలయానికి ప్రధానోపాధ్యాయుడు జయరాములు, ఉపాధ్యాయుడు సోమనబోయి న శ్రీనివాస్‌లు సోమవారం పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త వేముల సైదులు తదితరులు ఉన్నారు.

కంటి వెలుగు శిబిరాలు ప్రారంభం

ఆలేరురూరల్ : ఆలేరు పట్టణ కేంద్రంలోని రహదారి బంగ్లాలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని సోమవారం మున్సిపల్ చైర్మన్ శంకరయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పుట్ట మల్లేషం మున్సిపల్ వైస్‌చైర్మన్ మాధవి, కౌన్సిలర్లు బేతిరాములు, మాజీ సర్పంచ్ దాసి సంతోష్, కందుల శ్రీకాంత్, ఆలేటి అనీల్, పత్తి వెంకటేష్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని నాలుగో వార్డులో వినోబాభావే మందిరంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీ శ్రీనివాస్ ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ భాస్కర్‌రెడ్డి, వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, కౌన్సిలర్ పెద్దల చక్రపాణి, మెడికల్ ఆఫీసర్లు యాదగిరి, ఉమారాణి, నవీన్, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

‘ఎస్సీ, ఎస్టీ, బీసీల ఆత్మగౌరవం దెబ్బతీసేలా బడ్జెట్’

భువనగిరి : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఎస్సీ, ఎస్టీ, బీసీల ఆత్మగౌరవం దెబ్బతీసేలా ఉందని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పల్లగొర్ల మోదిరాందేవ్ అన్నారు. బడ్జెట్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు తక్కువ నిధులు కేటాయించడంతో సోమవారం బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో భువనగిరిలోని జాతీయ రహదారిపై రాస్తారోకో చేశారు. కార్యక్రమంలో బాలాజీ నాయక్, నరాల సాయికుమార్, అరుణ్‌కుమార్, మానస, అరుణ, విజయలక్ష్మీ, మహేష్, వల్లాల రాజ్‌కుమార్, వినయ్, సురేందర్ పాల్గొన్నారు.

బడ్జెట్‌లో దివ్యాంగులకు అన్యాయం

భువనగిరిటౌన్ : రాష్ట్ర బడ్జెట్‌లో దివ్యాంగులకు తీరని అన్యాయం జరిగిందని ఎన్‌పీఆర్‌డీ జిల్లా అధ్యక్షుడు సురుపంగ ప్రకాశ్, జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ అన్నారు. పట్టణ కేంద్రంలో సోమవారం ఆ సంఘం ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో పాక వెంకటేష్, రజిత, లలిత, స్వామి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర బడ్జెట్‌లో చేనేతకు నిరాశ

మోత్కూరు : రాష్ట్ర బడ్జెట్‌లో చేనేతకు నిరాశే మిగిలిందని చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుండు వెంకటనర్సు అన్నారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ బడ్జెట్‌లో ఎక్కువ నిధులు కేటా యించి చేనేత రుణమాఫీ చేస్తారని ఆశించిన చేనేత కార్మికులకు నిరాశే మిగిలిందన్నారు. కార్మికుల సమస్యలను విస్మరించిందన్నారు.

వైభవంగా సిద్ధేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవం

మోటకొండూర్: మండలంలోని చండేపల్లి శ్రీ సిద్ధేశ్వస్వామి ఆలయ వార్షికోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధర్మ కర్త సుదగాని జయరాములు, మల్లేష్‌గౌడ్ దంపతులు, ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు, మహి ళలు, తదితరులు పాల్గొన్నారు.

పాలకులకు ప్రజలే గుణపాఠం చెప్పాలి

● పీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య



గుండాల : వస్తాకొండూర్‌లో హాథ్ సే హాథ్ జోడో యాత్రలో పాల్గొన్న బీర్ల అయిలయ్య



రామన్నపేట : హాథ్ సే హాథ్ జోడో యాత్రలో వృద్ధులతో మాట్లాడుతున్న దైద రవీందర్

గుండాల: ప్రజా సమస్యలు పరిష్కరించలేని పాలకులకు ప్రజలే తగిన గుణపాఠం చెప్పాలని పీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య అన్నారు. సోమవారం మండలంలోని వస్తాకొండూర్ గ్రామంలో హాథ్ సే హాథ్ జోడో యాత్రను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా బండకొత్తపల్లి, తుర్కలశాపురం, వంగాల గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు అండెం సంజీవరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ లింగాల భిక్షం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాదగిరిగౌడ్, మధుసూదన్‌రెడ్డి, రాంరెడ్డి, కొర్న నరేష్, సంగి అలివేలు, కేమిడి అనిత, పురుగుల యాదలక్ష్మి, యాదగిరి, వెంకటేశ్వర్లు, రాజరత్నం, బండ్రు శోభారాణి, యాదగిరిగుట్ట ఎంపీపీ శీల శ్రీశైలం, ఆలేరు ఎంపీపీ అశోక్, ఆత్మకూరు(ఎం) ఎంపీపీ తండ మంగమ్మ, జెడ్పీటీసీ నరేందర్ గుప్తా, బాలరాజుగౌడ్, శంకర్‌నాయక్, మహేందర్‌గౌడ్, మల్లేశం, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

ఆత్మకూరు(ఎం): వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య గుండాల మండలంలో నిర్వహించిన హాథ్ సే హాథ్ జోడో యాత్రకు మద్దతు తెలిపేందుకు మండలం నుంచి బయలుదేరి వెళ్లారు. కార్యక్రమంలో ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం, జెడ్పీటీసీ నరేందర్ గుప్తా, సర్పంచ్ జన్నాయికోడె నగేష్, హన్మంతు గౌడ్, మల్లేశం గౌడ్ పాల్గొన్నారు.

పేదల సంక్షేమం కాంగ్రెస్‌తో నే సాధ్యం

రామన్నపేట : పేదల సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యమని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ అన్నారు. మండలంలోని సూరారం, బాచుప్పల్, తుర్కపల్లి గ్రామాల్లో హాథ్ సే హాథ్ జోడో యాత్రను నిర్వహించారు. రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్‌జోడో యాత్ర సందేశాన్ని ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, ఎంపీటీసీ వనం హర్షిణీచంద్రశేఖర్, మండడి శ్రీనివాస్‌రెడ్డి, మిర్యాల మల్లేశం, పున్న రమేష్, నర్సిరెడ్డి, సైదులు, జాన్‌రెడ్డి, హరిప్రసాద్, యాదయ్య, జగదీష్, వెంకటేష్, నర్సింహ, నాగేష్, రాము, నవీన్, వెంకటాచారి, గంగరాజు, మహేష్, స్వామి, నాగరాజు పాల్గొన్నారు. మండలంలోని నీర్నెముల గ్రామంలో పీసీసీ ప్రధానకార్యదర్శి కొండేటి మల్లయ్య అనుచరులు హాథ్ సే హాథ్ జోడో యాత్రను నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అశోక్, జమీరొద్దిన్, నర్సిరెడ్డి, మహ్మద్ ఎజాజ్,శివ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

భువనగిరిటౌన్ : మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్ అన్నారు. సోమవారం హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలో 9వ వార్డులో యాత్ర నిర్వహించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పిట్టల బాలారాజు, కొల్లూరి రాజు, బింగి నరేష్, దండు నరేష్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలంతా బీఆర్‌ఎస్ వైపే : డీసీసీబీ చైర్మన్



పార్టీ కండువా కప్పుతున్న డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

యాదగిరిగుట్ట: సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధితో తెలంగాణతో పాటు వివిధ రాష్ట్రాల ప్రజలంతా బీఆర్ఎస్ వైపే చూస్తున్నారని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని మరిపడగ గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు సోమవారం యాదగిరిగుట్టలో గొంగిడి మహేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో గుండాల మండల అధ్యక్షుడు ఖలీల్, ఏఎంసీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, గుండాల ఎంపీపీ అమారావతిశోభన్‌బాబు, వైస్ ఎంపీపీ మహేందర్‌రెడ్డి, ఎంఎంసీ వైస్ చైర్మన్ మూగల శ్రీనివాస్, మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ మందడి రామకృష్ణారెడ్డి, రాములు, బాల్‌రెడ్డి, ఎస్.వేణుగోపాల్‌యాదవ్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు దుంపల శ్రీనివాస్, సైదులు, గ్రామశాఖ అధ్యక్షులు అనంతుల శేఖర్, రాఘవులు, రాంమల్లు, నాగరాజు, దిలీప్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ఇద్దరికి డాక్టరేట్



విజయ్‌కుమార్



డాక్టరేట్ అందుకుంటున్న మెరుగు మధుసూదన్

యాదగిరిగుట్ట, యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని వంగపల్లి గ్రామంలో గల స్వామి వివేకానంద ఫార్మసీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌లుగా పనిచేస్తున్న మెరుగు మధుసూదన్, దర్శనం విజయ్‌కుమార్ రాజస్తాన్ రాష్ట్రంలోని ఎస్‌జేజేటీ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ అందుకున్నారు. సోమవారం యూనివర్సిటీలో నిర్వహించిన 11వ స్నాతకోత్సవంలో ఒడిశా గవర్నర్ ప్రొఫెసర్ గణేష్ లాల్, యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ వినోద్ టిబ్రివాల చేతులమీదుగా వారు డాక్టరేట్ అందుకున్నారు. దర్శనం విజయ్ కుమార్ ఫార్మసీ విభాగంలో ‘డిజైన్ డెవలప్‌మెంట్ ఇన్ విట్రో అండ్ ఇన్ వివో క్యారెక్టరైజేషన్ ఆఫ్ గ్యాస్ట్రో రిటెంటిటివ్ ఫ్లోటింగ్ డ్రగ్ డెలివరీ సిస్టం’ అనే అంశంపై ప్రొఫెసర్ డాక్టర్ జి. విజయ్‌కుమార్, యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ రాకేష్‌కుమార్ జాట్ పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు గాను డాక్టరేట్ లభించినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు స్వామి వివేకానంద ఫార్మసీ కళాశాల డైరెక్టర్ ఉదయ్‌కుమార్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ హేమామాలిని, కళాశాల బృందం అభినందనలు తెలిపారు.

ప్రతిఒక్కరూ ఉచితంగా న్యాయ సేవలు పొందవచ్చు

● జిల్లా జడ్జి బాలభాస్కర్ రావు



న్యాయ సేవా సలహా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న జిల్లా జడ్జి బాలభాస్కర్‌రావు

భువనగిరి: ప్రతిఒక్కరూ న్యాయ సేవా సంస్థ ద్వారా ఉచితంగా న్యాయ సేవలు పొందవచ్చని జిల్లా జడ్జి బాలభాస్కర్ రావు అన్నారు. సోమవారం పట్టణంలోని జిల్లా కోర్టు ఆవరణంలో న్యాయ సేవా సలహా కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. న్యాయ సేవా సలహా కేంద్రం డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్‌గా గాదెపాక శంకర్‌ను నియమించినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. దశరథరామయ్య, మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి కె. మారుతీదేవి, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు, అదనపు జూనియర్ సివిల్ జడ్జి కవిత, అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, డీసీపీ రాజేష్‌చంద్ర, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సభ్యులు అంజయ్య, శ్రీనివాస్‌రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కేశవరెడ్డి, కార్యదర్శి రాంరెడ్డి, సీడబ్ల్యూసీ చైర్మన్ బండారు జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా ‘డబుల్’ లబ్ధిదారుల ఎంపిక



మాట్లాడుతున్న ఎంపీపీ ప్రభాకర్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : పారదర్శకంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక జరిగిందని ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని జిబ్లక్‌పల్లి గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల తుది జాబితా లబ్ధిదారుల ఎంపిక కోసం గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో నిర్మించిన 36 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు గాను 48 మంది ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ఇందులో అధికారుల విచారణ, గ్రామసభల ద్వారా 33 మందిని ఎంపిక చేసినట్లు తెలిపారు. మిగిలిన మూడు ఇళ్లను పారిశుద్ధ్య కార్మికులు, భిక్షాటన వారికి కేటాయిస్తామన్నారు. అనంతరం అడిషనల్ డీఆర్‌డీఓ నాగిరెడ్డి మాట్లాడుతూ గ్రామసభలో వచ్చిన అభ్యంతరాలను స్వీకరించి, తుది విచారణ చేసి లబ్ధిదారులను ఎంపిక చేశామని పేర్కొన్నారు. కాగా లబ్ధిదారుల పేర్లను చదివేటప్పుడు కొందరికి అనర్హులకు ఇళ్లు కేటాయించారని గ్రామస్తులు అభ్యంతరాలను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామసభలో గందరగోళం నెలకొంది. కార్యక్రమంలో తహసీల్దార్ వీరాబాయి, ఎంపీడీఓ బాలశంకర్, వైస్‌ఎంపీపీ పాక వెంకటేశ్, సర్పంచ్ చిన్నలచ్చి లింగస్వామి, ఎంపీటీసీ రావుల శ్రీదేవి శేఖర్‌రెడ్డి, ఉపసర్పంచ్ ఆర్ల లింగస్వామియాదవ్, ఆర్ఐ వెంకట్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, నర్సింహచారి, మహేశ్, అంజమ్మ, శ్రీలత, కిష్టయ్య, లక్ష్మి, యా దయ్య, శోభ, ఆంజనేయులు, శంకర్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న క్రికెట్ పోటీలు

బీబీనగర్: మండలంలోని రాయరావుపేట గ్రామంలో ఎంపీపీ యర్కల సుధాకర్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలు సోమవారం కొనసాగాయి. సర్పంచ్‌ల టీం– పోలీస్‌ల టీంల మధ్య జరిగిన క్రికెట్ పోటీలో ఎస్ఐ సైదులు టీం గెలుపొందింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంతోషరమేష్, ఎంపీడీఓ శ్రీవాణి, ఎంపీటీసీ విజయలక్ష్మీపాండురంగం తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

బొమ్మలరామారం : రేషన్ డీలర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని రేషన్ డీలర్ల సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షుడు సుర్వీ వెంకటేష్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం రేషన్ డీలర్‌ల సమాఖ్య నాయకులు రవి, రాజు, తాడెం అంజనేయులు, ప్రకాష్, దశరథ,శివ కుమార్, టను నాయక్ పాలొన్నారు.

తల్లిదండ్రుల సంరక్షణను విస్మరించొద్దు



కేసులను విచారిస్తున్న సీనియర్ సిటిజన్, తల్లిదండ్రుల సంరక్షణ ట్రిబ్యునల్ చైర్మన్

చౌటుప్పల్: తల్లిదండ్రుల సంరక్షణ బాధ్యతను పిల్లలు విస్మరించొద్దని సీనియర్ సిటిజన్, తల్లిదండ్రుల సంరక్షణ ట్రిబ్యునల్ చైర్మన్ కంచర్ల వెంకట ఉపేందర్‌రెడ్డి అన్నారు. తమ కుమారులు తమను పట్టించుకోవడం లేదని చౌటుప్పల్‌కు చెందిన పడాల చంద్రమణి, వలిగొండ మండలం నాగారం గ్రామానికి చెందిన జోగు శంకరయ్య ట్రిబ్యునల్‌లో ఇటీవల ఫిర్యాదు చేశారు. ఈ మేరకు సోమవారం విచారణ నిర్వహించారు. సమస్యను పరిష్కరించుకోవడానికి గడువు కోరడంతో ఈ కేసులను ఈ నెల 13వ తేదీకి వాయిదా వేశారు. తల్లిదండ్రులు సంపాదించిన ఆస్తులను అనుభవిస్తున్న సంతానం వారిని విస్మరించడం సరికాదన్నారు. తల్లిదండ్రుల సంరక్షణను పట్టించుకోని పక్షంలో ట్రిబ్యునల్ కఠిన శిక్షలకు ఆదేశిస్తుందని, పరిస్థితులను బట్టి ఆస్తులను వెనక్కి తీసుకోవడం, క్రిమినల్ కేసులు సైతం నమోదు చేస్తుందన్నారు. కార్యక్రమంలో ట్రిబ్యునల్ సభ్యుడు, న్యాయవాది ముత్యాల సత్తిరెడ్డి, సెక్షన్ అధికారి సురేంద్రశర్మ పాల్గొన్నారు.

బాలల హక్కులను కాపాడడం అందరి బాధ్యత



సంస్థాన్ నారాయణపురం : మాట్లాడుతున్న ఎంపీపీ ఉమాదేవి

సంస్థాన్ నారాయణపురం: బాలల హక్కులను కాపాడడం అందరి బాధ్యత అని ఎంపీపీ గుత్త ఉమాదేవి అన్నారు. స్నేహిత కార్యక్రమంపై మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి మంగ్తానాయక్, ఎంపీడీఓ రాములు, ఎంపీఓ నర్సింహ రావు, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కులను కాపాడడమే స్నేహిత లక్ష్యం

అడ్డగూడూరు : బాలల హక్కులను కాపాడడమే స్నేహిత లక్ష్యం అని ఎంపీపీ దర్శనాల అంజయ్య అన్నారు.సోమవారం మడంల పరిషత్ కార్యాలయంలో రెండో విడత స్నేహిత అవగాహన కార్యక్రమాన్ని చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ కవిత ఆధ్వర్యంలో నిర్వహించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతు బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. పల్లెల్లో బాలల పరిరక్షణ కమిటీలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీరాముల జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

పశుసంపదను కాపాడుకోవాలి

చౌటుప్పల్ : రైతులు పశుసంపదను కాపాడుకోవాలని పెద్దకొండూర్ సర్పంచ్ కాయితి రమేష్‌గౌడ్ అన్నారు. దివీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో గ్రామంలో సోమవారం ఏర్పాటు చేసిన ఉచిత పశు వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. పశువైద్యాధికారి పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో పశువులు గొర్రెలు, మేకలకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దివీస్ ప్రతినిధులు వల్లూరి వెంకటరాజు, సాయికృష్ణ పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచిత వైద్య పరీక్షలు

మండల పరిధిలోని ఎనగండితండా, అల్లాపురం గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాల్లో దివీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గోపి, వంశీకృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి



మాట్లాడుతున్న నర్సింహా రావు

భువనగిరి : విద్యార్థులు క్రీడల్లో రాణించాలని మాజీ టెస్ట్ క్రికెట్ క్రీడాకారుడు ఎంవీ నర్సిం హా రావు అన్నారు. సోమవారం పట్టణంలోని శ్రీ లక్ష్మీనర్సింహ స్వామి డిగ్రీ కళాశాల ఆవరణలో అంతర్ కళాశాలల క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగ మాట్లాడుతూ క్రీడలతో మానిసి కోల్లాసం కలుగుతుందన్నారు. అనంతరం ఇంటర్ కళాశాలల టోర్నమెంట్స్ కోఆర్డినేటర్స్ హరి నారాయణ మాట్లాడుతూ కళాశాలల్లో నిర్వహించే అంతర్ క్రీడా పోటీలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి రావి సుఖేష్‌రెడ్డి, ఎగ్జిబిషన్ సొసైటీ క్రీడల అడ్వైజర్ మంజీత్‌రెడ్డి, కన్వీనర్ డాక్టర్ వంశీ తిలక్, అనురాగ్ మీశ్రా, వరుణ్, ప్రిన్సిపల్ శ్రీనివాస్, పాండురంగం, జగన్నాథ్, కృష్ణయ్య, బాల్‌రెడ్డి, స్నేహలత, సుధా, బాలరాజు, సామకృష్ణ పాల్గొన్నారు.

స్వపరిపాలన దినోత్సవం



స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలోని తాళ్లసింగారం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో సోమవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, అధికారులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బత్తుల రాజ్యలక్ష్మీస్వామి, మాజీ సర్పంచ్ సుర్వి నర్సింహ గౌడ్, ప్రధానోపాధ్యాయుడు కంచర్ల హర్షవర్ధన్‌రెడ్డి, ఎస్ఎంసీ చైర్మన్ జంపాల కవితకృష్ణ, ఉపాధ్యాయులు రేగట్టి రాజిరెడ్డి, సుర్వి కీర్తి, పద్మ, ఉమ, నోడల్ అధికారి చాప్లానాయక్, మురళిమోహన్, మాజీ సర్పంచ్ సుర్వి నర్సింహ్మా, మార్కు, సాలమ్మ, సునిత, పారిజాత, మహేశ్వరి, పూలమ్మ పాల్గొన్నారు.

‘332 క్రీడా ప్రాంగణాలు పూర్తి ’

భూదాన్‌పోచంపల్లి : జిల్లా వ్యాప్తంగా 421 గ్రామ పంచాయతీలకు గాను 332 పంచాయతీల్లో తెలంగాణ క్రీడా ప్రాంగణాలు పూర్తయినట్లు అడిషనల్ డీఆర్‌డీఓ నాగిరెడ్డి తెలిపారు. మండలంలోని జిబ్లక్‌పల్లిలో నిర్మించిన క్రీడా ప్రాంగణాన్ని సోమవారం ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ బాలశంకర్, సర్పంచ్ చిన్నలచ్చి లింగస్వామి, ఉపసర్పంచ్ ఆర్ల లింగస్వామియాదవ్, ఈజీఎస్ ఏపీఓ కృష్ణమూర్తి పాల్గొన్నారు.

పోలీస్ వాహనం బోల్తా.. నలుగురికి గాయాలు

మోత్కూరు: పోలీస్ వాహనం అదుపు తప్పి బోల్తా కొట్టడంతో నలుగురికి గాయాలయ్యాయి. మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలో చోటు చేసుకున్న ఈ ఘటన వివరాలు ఇలా ఉన్నాయి.మోత్కూరుకు చెందిన పెట్రోలింగ్ వాహనంలో మహిళా కానిస్టేబుల్ కవిత, కానిస్టేబుల్ (డ్రైవర్) పాండు మండలంలోని పాటిమట్లకు చెందిన కురుమేటి సుగుణమ్మ, ఆమె కుమార్తె మహేశ్వరితో కలిసి కేసు విషయమై భువనగిరికి వెళ్లారు. అక్కడ పని ముగించుకుని తిరిగి వస్తుండగా రాజన్నగూడెం వద్ద వాహనం అదుపుతప్పి చెట్ల పొదల్లోకి వెళ్లి పల్టీ కొట్టింది. దీంతో వాహనంలో ఉన్న నలుగురికి స్వల్ప గాయాలయ్యాయి. ఎస్ఐ జానకిరాంరెడ్డి ఆదేశాల మేరకు వారిని భువనగిరి ఆస్పత్రికి తరలించారు. నలుగురు క్షేమంగా ఉండటంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.

సంక్షిప్త సమాచారం

ఆయుష్మాన్ కార్డు తీసుకోవాలి

భువనగిరిటౌన్ : ప్రతి ఒక్కరూ ఆయుష్మాన్ కార్డు తీసుకోవాలని 20వ వార్డు కౌన్సిలర్ పచ్చర్ల హేమలతజగన్ అన్నారు. సోమవారం ఆ వార్డులో ఆయూష్మాన్ కార్డు కోసం పలువురితో ఈ కేవైసీ పూర్తి చేయించారు. కార్యక్రమంలో ఆరోగ్య మిత్ర టీం లీడర్‌జ్యోతికుమార్, సబిత పాల్గొన్నారు.

నేడు సమన్వయ కమిటీ సమావేశం

బీబీనగర్: మండలంలోని పడమటిసోమారం గ్రామంలో ఈ నెల 14నుంచి ప్రారంభంకానున్న శ్రీ లింగబస్వేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలపై మంగళవారం సమన్వయ కమిటీ సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ నరేందర్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

లంబాడీ హక్కుల పోరాట సమితి నాయకుల అరెస్టు

సంస్థాన్ నారాయణపురం: చలో అసెంబ్లీ ముట్టడికి బయలుదేరి వెళ్తున్న లంబాడీ హక్కుల పోరాట సమితి నాయకులను సోమవారం పోలీస్‌లు అరెస్ట్ చేశారు. అనంతరం సొంత పూచికత్తుపై విడిచిపెట్టారు. అరెస్టయిన వారిలో పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సేనావత్ జలంధర్‌నాయక్, మండల అధ్యక్షుడు కొర్ర దేవానాయక్ ఉన్నారు.

రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

ఆలేరురూరల్ : తాటి చెట్టుపై నుంచి పడి మృతి చెందిన గీత కార్మికులకు రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు దూపటి వెంకటేశ్ అన్నారు. తాటి చెట్టుపై కింద పడ్డ మండలంలోని టంగుటూరు గ్రామానికి చెందిన దూసరి శ్రీనివాస్‌ను సోమవారం పరామర్శించారు. ఆకార్యక్రమలో పూజారి కుమార్, శంకరయ్య, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

108 సేవలను సద్వినియోగం చేసుకోవాలి

తుర్కపల్లి: : 108 సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని 108 సిబ్బంది రాకేశ్, ఎల్లస్వామి అన్నారు. సోమవారం మండలంలోని ప్రాథమిక వైద్య కేంద్రంలో 108 సేవలపై ఆశవర్కర్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సునీల్, ఈశ్వర్, 108 సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అధికారులపై చర్య తీసుకోవాలని వినతి

ఆత్మకూరు(ఎం): ఇసుక రవాణాకు సంబంధించి పర్మిషన్ ఇచ్చే విషయంలో అక్రమాలకు పాల్పడుతున్న రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ కామునిగూడెం గ్రామానికి చెందిన మాద ఉపేందర్, మాద శ్రీధర్ సోమవారం కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. రెవెన్యూ అధికారులకు అనుకూలంగా ఉన్న ఇసుక ట్రాక్టర్ యజమానులకు పాత చలాన్ల మీద ఇసుక రవాణాకు అనుమతులు ఇచ్చి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌ను నియమించాలని..

మోత్కూరు : మోత్కూరుకు రెగ్యూలర్ మున్సిపల్ కమిషనర్‌ను నియమించాలని కోరుతూ అఖిల పక్ష నాయకులు సోమవారం కలెక్టర్ పమేలా సత్పతికి వినతి పత్రం అందజేశారు. ఇన్‌చార్జ్ కమిషనర్‌తో నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వినతి పత్రంలో పేర్కొన్నారు. సమస్యలపై ఇన్‌చార్జ్ కమిషనర్ స్పందించడం లేదని, ప్రభుత్వ భూములు కబ్జాలకు గురవుతున్నాయని వినతి పత్రంలో పేర్కొన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో బీసీ విద్యార్థి యువజన సంఘం జాతీయ అధ్యక్షుడు గడ్డం నర్సింహ, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అవిశెట్టి అవిలుమల్లు, బీజేపీ పట్టణ అధ్యక్షులు బయ్యని రాజు, రాము పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి సన్మానం

చౌటుప్పల్ : కూకట్‌పల్లిలో ఈ నెల 5న ఆదియోగి పరమేశ్వర యోగ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి యోగా పోటీల్లో స్థానిక గాయత్రి కళాశాలకు చెందిన విద్యార్థి పాలకూర్ల హరీశ్ స్వర్ణ పతకం సాధించా డు కళాశాల చైర్మన్ బండా మయూర్‌రెడ్డి సోమవారం విద్యార్థి హరీశ్‌ను సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో కరస్పాంటెండెంట్ బీమిడి రాంరెడ్డి పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ధ్యేయం

తుర్కపల్లి: గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ భూక్యా సుశీలరవీందర్‌నాయక్, జెడ్పీ వైస్ చైర్మన్ బీకునాయక్ అన్నారు. సోమవారం బీల్యాతండాలో చేపట్టిన సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జ్యోతిభాస్కర్‌నాయక్, పీఏసీఏస్ చైర్మన్ నర్సింహారెడ్డి, పడాల శ్రీనివాస్, నర్సింహులు, ఉపసర్పంచ్ లచ్చిరాంనాయక్, కోఆప్షన్ రహెమత్ షరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

ట్రేడ్ లైసెన్స్‌పై అవగాహన

యాదగిరిగుట్ట: పట్టణంలో మున్సిపల్ అధికారులు సోమవారం ట్రేడ్ లైసెన్స్‌పై స్పెషల్ డ్రైవ్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రధాన రహదారిపై ఉన్న దుకాణదారులకు ట్రేడ్ లైసెన్స్ పై అవగాహన కల్పించారు. ఖచ్చితంగా ప్రతి దుకాణదారుడు లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. 8మంది దుకాణదారులు ట్రేడ్ లైసెన్స్‌ను పొందినట్లు తెలిపారు. కార్యక్రకమంలో మున్సిపల్ జూనియర్ అసిస్టెంట్ ఇస్తారి, మున్సిపల్ సిబ్బంది శేషగిరి, రామకృష్ణ, మల్లేష్, కుమార్, గణేష్ తదితరులున్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

వలిగొండ : మండలంలోని లింగరాజుపెల్లికి చెందిన గంగదారి ఐలయ్యకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.48వేల చెక్కును సోమవారం స్థానిక టీఆర్ఎస్ నాయకులకు అందజేశారు. కార్యక్రమంలో బొడిగ లింగస్వామి,పబ్బు నర్సింహ, ఆశయ్య, బ్రహ్మయ్య, సుదర్శన్, యా దయ్య, వెంకటేశం, కిరణ్, పెంటయ్య, రాజు పాల్గొన్నారు.

రామన్నపేట : మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన సిలువేరు జ్యోతికి మంజూరైన రూ. 3లక్షల ఎల్ఓసీ చెక్కును ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సోమవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ అప్పం లక్ష్మీనర్సు, ఉపసర్పంచ్ దాసిరెడ్డి శ్రవణ్ కుమార్ రెడ్డి, సత్యనారాయణ, హరీశ్ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి జూడో పోటీలకు విద్యార్థుల ఎంపిక



ఎంపికైన విద్యార్థులు

మోత్కూరు : పట్టణంలోని సాయి చైతన్య స్కూల్ ఆవరణలో సోమవారం జూడో అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి జూడో పోటీలకు సబ్ జూనియర్ విభాగంలో ఎంపికలు నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ లక్ష్మీ నర్సింహారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో పతకాలు సాధించి జిల్లాకు పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా జూడో కార్యదర్శి బాలరాజు, యానాల దామోదర్‌రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ రవీందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ చేతరాశి అంజయ్య, వెంకట్, కసుకు రాజు, కె.సోమరాజు, రమేష్, నిఖిల్, శివాణీ పాల్గొన్నారు.

యోగా పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

భూదాన్‌పోచంపల్లి : హైదరాబాద్‌లోని ఆదియోగి పరమేశ్వర ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన రాష్ట్రస్థాయి యోగా పోటీల్లో పోచంపల్లిలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. విద్యార్థులను స్కూల్ డైరెక్టర్ వంగూరి పాండు, స్కూల్ ఇంచార్జ్ వంగూరి స్వాతి, ప్రిన్సిపల్ విశ్వనాథ్ అభినందించారు.

ఘనంగా శతఘటాభిషేకం

భూదాన్‌పోచంపల్లి : మున్సిపల్ కేంద్రంలోని శ్రీ మహామ్మాయిదేవి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం శత ఘటాభిషేకం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక చిన్నేటి నుంచి పవిత్ర జలాలను బిందెలలో ఎత్తుకుని వచ్చి అభిషేకం చేశారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ చేపూరు రామ్మోహనచారి, కృష్ణమాచారి, రాఘవేంద్రచారి, స్వామి, ఆనంద్‌చారి పాల్గొన్నారు.

అక్రమ గ్యాస్ సిలిండర్ల పట్టివేత

భూదాన్‌పోచంపల్లి : అక్రమంగా చిన్న సిలిండర్లలో ఎల్‌పీజీ గ్యాస్ నింపుతున్న షాపుపై సోమవారం ఎస్ఓటీ పోలీసులు దాడి చేసి సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఓటీ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణ కేంద్రంలోని వినాయక స్టీల్ షాప్ యజమాని పర్వతం శ్రీనివాస్ అక్రమంగా గృహావసరాల సిలిండర్ల నుంచి చిన్న సిలిండర్లలో గ్యాస్ రీఫిల్లింగ్ చేస్తున్నాడన్న దాడి చేసి 2 ఎల్‌పీజీ సిలిండర్లు, 10 చిన్న సిలిండర్లు, రీఫిల్లింగ్ చేసే పైపు, రాడ్‌తో పాటు వెయింగ్ మిషన్ స్వాధీనం చేసుకున్నారు. శ్రీనివాస్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

జూదరుల అరెస్ట్

తుర్కపల్లి: మండలంలోని నాగాయపల్లి శివారులో పేకాట ఆడుతున్న ఐదుగురిని సోమవారం పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రెండు మోటర్ సైకిళ్లు, 4 సెల్‌ఫోన్లు, రూ.450 నగదును స్వాధీనం చేసుకుని, కేసును నమోదు చేసినట్లు ఎస్ఐ రాఘవేందర్‌గౌడ్ తెలిపారు.

ముదిరాజ్‌లకు ప్రాధాన్యం ఇవ్వాలి

బొమ్మలరామారం : ముదిరాజ్‌లకు అన్ని రాజకీయ పార్టీలు ప్రాధాన్యం ఇవ్వాలని ఆ సంఘం మండల నాయకుడు, వైస్ ఎంపీపీ గొడుగు శోభ చంద్రమౌళి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కుషంగల సత్యనారయణ, రాగుల బల్‌రాం అన్నారు. మండలంలోని చీకటిమామిడి గ్రామంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు మేడబోయిన గణేష్,దండు కృష్ణమూర్తి,దండు తిరుమలయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.